జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 31-8-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 440 పేజీలు: 4 వెల : రూ.7

# తప్పు కప్పిపుచ్చుకునేందుకు.. ముట్ట



- ఆ ఉద్యోగి ఒక్కడేనా? వెనుక ఉన్నదెవరు?
- గురు రాఘవేంద్ర ఏజెన్సీ ద్వారానే కోట్ల లావాదేవీలు
- కోటికి ఇరవై లక్షల పని
- ఎనభై లక్షలు పక్కదారి
- స్వాతంత్ర్య దినోత్సవ శకటానికి కూడా ప్రజల డబ్బులు
- కారు తిరగకపోయినా నెలకు ముప్పై ఐదు వేలు వసూల్
- మహిళా సంఘాల కమీషన్లు మింగివేత
- ఆడిటు రిపోర్టులు తప్పులు చూపించినా అధికారులు మౌనం
- ప్రజల డబ్బు దోచుకున్నవారిపై కఠిన చర్యలే పరిష్కారం
- నిజం మరుగున పడదు!
- నిజాయితీ ఎప్పుడు గెలుస్తూనే ఉంటుంది
- అవినీతి బయటపడగానే దృష్టి మళ్లించే ఆరోపణలు
- డీఆర్‌డీఏలో ఆనకొండ
- పత్రికపై లంచం ఆరోపణ
- తప్పుదారి పట్టించే మాటలు

**శ్రీకాకుళం, ఆగస్టు 30(వార్త):** శ్రీకాకుళం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగిన కోట్ల రూపాయల అవినీతి బయటపడిన వెంటనే, ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి ఇప్పుడు దృష్టి మరల్చే ప్రయత్నం మొదలుపెట్టాడు. ప్రభుత్వ నిధులను బోగస్ బిల్లులు, తప్పుడు సంస్థల పేర్లతో లాగి కోట్లు సంపాదించిన వాస్తవాలు ఒకదాని తర్వాత ఒకటి వెలుగులోకి వస్తుంటే, తనపై ఉన్న భారాన్ని తప్పించుకోవడానికి కొత్త కొత్త మాటలు చెబుతున్నాడు. పత్రిక ఎడిటర్‌పై లంచం ఆరోపణలు చేసి, వాస్తవం నుండి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నాడు. తాను చేసిన దోపిడీ బయటపడగానే, ఇతరులపై మట్టికరిపించడం ద్వారా తన దోషాన్ని మరుగునపరిచే ప్రయత్నమే ఇది. అవినీతి చేసింది తాను ఒక్కడే కాదని వాపోతూనే.. దోషాన్ని తగ్గించుకోవాలన్న ప్రయత్నం చేస్తే తప్పులు దాగిపోవు. 'తన శాఖలో ఎంతోమంది అవినీతి చేశారు, ఒక్కడినే టార్గెట్ చేస్తున్నారు' అని చెప్పడం ద్వారా తన నేరాన్ని తక్కువగా చూపించుకోవాలని చూస్తున్నాడు. కానీ బిల్లులు, అకౌంటు స్టేట్మెంట్లు, వాహన అద్దె రికార్డులు.. ఇవన్నీ అతడి ప్రమేయాన్ని బలంగా నిరూపిస్తున్నాయి.

## గురు రాఘవేంద్ర ఏజెన్సీ ద్వారానే పెద్ద ఎత్తున లావాదేవీలు


కోటికి చూపిన పనికి ఇరవై లక్షలు మాత్రమే ఖర్చు చేసి, మిగతా ఎనభై లక్షలు అధికారులకు పప్పు బెల్లాళ్ల పంపిణీ చేశామని తానే వాపోయాడు. ఇది అవినీతి ఎంత స్థాయిలో జరిగిందో స్పష్టంగా చెబుతోంది. బిల్లులు స్పష్టంగా సేకరించిన 'జాతీయ వార్త' ఈ కథనంతో పాటు వాటిని అచ్చు వేస్తోంది

## అధికారుల మౌనం ప్రశ్నార్థకం

ఆడిటు రిపోర్టుల్లో తప్పులు బయటపడినా ఇప్పటి వరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది. "ఒక చిన్న ఉద్యోగి ఒక్కడిగా కోట్లు మింగగలడా? వెనుక ఉన్న పెద్దలు ఎవరు?" అన్న ప్రశ్నలు ఇప్పుడు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల డబ్బుతో శకటాలకూ ఖర్చు ఇప్పటిది కాకపోవచ్చు కానీ రెండేళ్ల క్రితం జరిగిందే కదా. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ శకటానికి రెండున్నర లక్షలు ఖర్చు చేశామని చెప్పిన మాటలు, ప్రజా డబ్బులు ఎలా అడ్డదిడ్డంగా వాడుతున్నారో బయటపెడుతున్నాయి. అందుకు చెల్లించిన బిల్లులు వాస్తవాన్ని దాయలేవు కదా!

## కారు తిరగకపోయినా నెలకు ముప్పై ఐదు వేలు

ప్రాజెక్టు డైరెక్టర్ వాహనం పేరుతో తన సొంత కారునే అద్దెకు ఇచ్చి, అది తిరగకపోయినా నెలకు ముప్పై ఐదు వేల రూపాయలు తీసుకున్నాడు. ఇలాంటి దోపిడీలు ఒక్కటే కాదు, పలు


Sri Guru Raghavendra & Co
(General Merchants)
Prop : K.V.V.N. Murthy
ETCHERLA - SRIKAKULAM Dist.
CASH / CREDIT
Name: PD DRDA
State AP Code : 37
Bank Name City Union Bank Ltd., Bank Branch Srikakulam
A/c No 156120000189087 IFSC Code CIUB0000156

కోణాల్లో కొనసాగాయి. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో సంపాదించిన ఆస్తులు, బ్యాంకు బ్యాలెన్సు ఫోన్పే ద్వారా చేసిన చెల్లింపులు ఇవన్నీ బయటపడాల్సి ఉంది.

## మహిళా సంఘాల కమీషన్లు కూడా మింగివేత

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనూ అవినీతి విస్తరించింది. మహిళా సంఘాలకు రావలసిన కమిషన్లు కూడా తప్పుడు అకౌంట్లకు మళ్లించబడినట్లు బయటపడింది. ఇవన్నీ చేసింది ఒక్కడా లేదా మరింత మందా అన్న విషయాన్ని పక్కన పెడితే దొరికింది మాత్రం రమణ. అతని పాత్ర బిల్లుల ద్వారా స్పష్టంగా బయటపడింది.

## ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయలేరు

ప్రజల డబ్బులను దోచుకున్నవారు పత్రికలపై తప్పుడు ఆరోపణలు చేసి, దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినా వాస్తవాన్ని దాచిపెట్టలేరు. రికార్డులు, బిల్లులు, ఖాతాలు – ఇవన్నీ నిజాన్ని బయటపెడతాయి. ప్రజల డబ్బు దోచుకున్నవారిని చట్టం వదిలిపెట్టదు. ఎలాంటి ఆరోపణలు చేసినా, దృష్టి మరల్చినా, నిజం వెలుగులోకి వచ్చి తీరుతుంది. దోషులపై కఠిన చర్యలు తప్ప మరే మార్గం లేదు.

## 'ఒక్కడేనా?' అనే వాపోయి !

"ఒక్కడినే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?" అనే ప్రశ్నతో తాను చేసిన దోపిడీకి బరువు తగ్గించుకోవాలని చూస్తున్నాడు. కానీ ఒక చిన్న ఉద్యోగి ఒక్కడే కోట్లు మింగగలడా? అనే ప్రశ్న మాత్రం ప్రజల ముందే ఉంది. రికార్డులే సాక్ష్యం. దోపిడీ అంతా బయటకే అన్నది సుస్పష్టం కదా. బిల్లులు, ఖాతాలు, వాహన అద్దె రసీదులు, తప్పుడు సంస్థల పేర్లు.. ఇవన్నీ దోపిడీకి నిదర్శనాలుగా మిగిలాయి. ఎన్ని ఆరోపణలు చేసినా, ఈ రికార్డులను చెరిపేయలేరు.

### ఇకపై రోజుకో బండారం..

శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ నిధుల దోపిడీకి పాల్పడినవారు ఇప్పుడు దృష్టి మళ్లించేందుకు తప్పుడు ఆరోపణలు చేసి తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కానీ పత్రిక జోలికి వస్తే.. రోజుకో బండారం బయటపడుతూనే ఉంటుంది. తనపై కేసులు నమోదవుతున్న వేళ, 'పత్రిక లంచం అడిగింది' అనే అబద్ధపు కథలు చెబుతూ నేరాన్ని మరుగునపరచాలనుకోవడం అతడి దుష్టచతురతకే నిదర్శనం.

# నన్నెవరూ.. ఏం చేయలేరు?



- సిబ్బందితో నిత్యం మంగమ్మ వాగ్వాదం
- గతంలో పలు పత్రికల్లో ఆమెపై వరుస కథనాలు
- విచారణకు ఆదేశించిన డీఎంహెచ్‌వో
- నివేదిక ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకోకపోవడంలో జాప్యం
- వైద్యఆరోగ్యశాఖ అధికారుల తీరుపై విమర్శలు

**వజ్రపుకొత్తూరు/సంతబొమ్మాళి, ఆగస్టు 30 (వార్త):** ఇష్టారాజ్యంగా బయోమెట్రిక్, విధులు నిర్వహించిన గోవింద పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మపై గతంలో పలు పత్రికలలో వరుసగా కథనాలు రావడంతో డీఎం హెచ్‌వో స్పందించి ఎంక్వయిరీ వేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మేరీ కేథరిన్, డీఐవో డాక్టర్ రామదాసు విచారణ చేసిన అనంతరం నివేదికను ఉన్నత అధికారులకు అందించినప్పటికీ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆమె కింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతిరోజు పీహెచ్‌సీలో వాగ్వాదానికి దిగుతోందని, నాపై ఎన్ని ఫిర్యాదులు చేసుకున్న నన్నెవరూ ఏమి చేయలేరని బహిరంగంగానే చెబుతోందని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. అక్కడితో ఆగకుండా జిల్లా అధికారులు కార్యాలయానికి వెళ్లి నాపై ఎటువంటి చర్యలు తీసుకున్న ఊరుకునేది లేదని బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. గోవిందపురం పిహెచ్సిలో సిబ్బంది మొత్తం మంగమ్మ వ్యవహార శైలిని తట్టుకోలేక మూకుమ్మడిగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మంగమ్మ పనిచేసిన ప్రతి పీహెచ్‌సీలో ఇదే వ్యవహార శైలి ఉన్నప్పటికీ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సరైన చర్యలు చేపట్టక పోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మందస పిహెచ్సిలో మంగమ్మకు వేతనం అందిస్తున్నప్పటికీ గోవిందపురంలో ఆమె విధులు నిర్వహించడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని సిబ్బంది నుండి విమర్శలు ఉండనే ఉన్నాయి. విధులు నిర్వహించడం కన్నా యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్‌లో రీల్ చేయడమే ఆమె ప్రత్యేకతని తెలుస్తోంది. మంగమ్మ సిబ్బందిపై ప్రతిరోజూ వాగ్వాదంతో విరుచుకు పడడంతో ఎవరైనా సిబ్బంది ప్రశ్నిస్తే మహిళా సిబ్బంది తన బట్టలు చించేవారని వాళ్లపై వజ్రపు కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి చిన్నారులు పౌష్టికాహారం కాజేసినా, ప్రతిరోజు ఆసుపత్రిలో గందరగోళం సృష్టించినా, ఇష్టారాజ్యంగా బయోమెట్రిక్ వేసినా, మెమోలు జారీ చేసిన ఐ డోంట్ కేర్ అంటున్న హెచ్ ఈ మంగమ్మపై ఇప్పటికైనా ఆ శాఖ జిల్లా అధికారులు తీసుకోవాల్సివుంది. లేకుంటే స్థానిక నాయకులు రంగప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేషనల్ కన్వెన్షన్ 2025 ప్రతినిధులుగా ఎమ్మెల్యే శిరీష దంపతులు

**పలాస, ఆగస్టు 30(వార్త):** ఢిల్లీలో జరుగుతున్న "నారెడకో" 17వ నేషనల్ కన్వెన్షన్ 2025కు ప్రతినిధులుగా ఎమ్మెల్యే గౌతు శిరీష, వెంకన్నచౌదరి శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు విచ్చేసి రియల్ఎస్టేట్, నిర్మాణ రంగం, పౌర విమానయాన శాఖల మధ్య సమన్వయంతో కలిగే దేశ అభివృద్ధి గురించి వివరించారు.




# గిరిజనులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలి

**- ప్రముఖ న్యాయవాదులు**

**బీకేఆర్ పట్నాయక్, దేవరాజు**

**పలాస, ఆగస్టు 30(వార్త):** గిరిజనులకు ప్రభు త్వం కల్పిస్తున్న అన్ని పథకాలు అందిపుచ్చుకోవాలని ప్రముఖ న్యాయవాదులు బి కే ఆర్ పట్నాయక్, దేవరాజులు అన్నారు. పలాస లో పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలుర వసతి గృహంలో నందు న్యాయవిజ్ఞాన సదస్సును మండల న్యాయ సేవా సంఘం, పలాస వారి ద్వారా నిర్వహించగా గౌరవ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాలపై, గౌరవ జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం పలాస వారి సూచనలపై ఈ న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. బి కామేశ్వరరావు పట్నాయక్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించి, అదేవిధంగా వైద్య సదుపాయాలను పొంది అభివృద్ధి చెందాలని, విద్య ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలియజేశారు. బాల్యవివాహాలు ఎక్కడా జరగకుండా చూడాలని, ఏదైనా అటువంటి బాల్య వివాహప్రయత్నంలు జరిగితే వెంటనే ఉచిత న్యాయ సేవలు టోల్ ఫ్రీ నెంబర్ కి గాని లేదా బాలల సంరక్షణ సమితికి గాని తెలియజేయాలని, అటువంటివి జరిగినప్పుడు జరిగే అనర్థాలు ఏమిటి అంటే స్త్రీ యొక్క శరీరము వివాహానికి తరువాత గర్భం దాల్చితే, శిశువు, తల్లి యొక్క ప్రాణాలకు ముప్పు అనీ, 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు ఏ ఆడపిల్లకి వివాహము చేయరాదని, అప్పుడే వారు 18 సంవత్సరాల దాటాక దేహదారుద్యము పొంది వారు వైవాహిక జీవితానికి అర్హతగా ఉంటారని తెలియజేశారు. సీనియర్ న్యాయవాది కె దేవరాజు ట్లాడుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా వారి వారి గ్రామాలలో వారి తల్లిదండ్రులకు వారితో పాటు ఉన్న అక్కచెల్లెళ్లకు



అందరికీ కూడా ఈ బాల్యవివాహాల నిషేధం చట్టంపై, తధానంతరం కలిగే దుష్ప్రభవాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. యువత ముందుకు వచ్చి ఇటువంటి అనర్ధాలు జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారి భాస్కరరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి వైసీపీ నేతల పరామర్శ





**పలాస, ఆగస్టు 30(వార్త):** ఉద్దానం రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ చింత జనార్ధన్‌రావు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా), మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియ రామకృష్ణ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట వైయస్సార్సీపి డాక్టర్స్ సెల్ పలాస నియోజకవర్గ విభాగపు అధ్యక్షులు మట్ట జయరాం, ఉద్దానం రామకృష్ణాపురం సర్పంచ్ చింత రామారావు, వైఎస్ ఆర్సిపి యువజన నేత దున్న బుజ్జి, వైసీపీ నాయ కులు మరడ భాస్కరరావు, కూన హేమచలం, సవర సోమేశ్, గొర్ల వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో సమర్ధవంతమైన సేవలు

**పలాస, ఆగస్టు 30(వార్త):** ఎమ్మెల్యే గౌతు శిరీష సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సాంకేతికత ద్వారా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేస్తుందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం గ్రామంలో శనివారం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపడుతోందని, అందులో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టబడిందని తెలిపారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు పారదర్శకంగా, సులభంగా రేషన్ సరుకులు అందుతాయని అయిన వివరించారు. ఈ కార్డులు ఆధునిక సాంకేతికతతో రూపొందించబడ్డాయని, ఇవి రేషన్ సరుకుల పంపిణీలో సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, అవినీతిని నిరోధించడంలో కూడా సహాయపడతాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పలాస శాసనసభ్యులు గౌతు శిరీషమ్మ గారు కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, మాజీ సర్పంచ్ సీపాన గోపి, ఉప సర్పంచ్ గుంట సత్యం, వార్డు మెంబర్ గొర్లె గణేష్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు గోరకల



విఘ్నేష్, పీఎంసి చైర్మన్ కర్ని శ్రీను, కూటమి నాయకులు నారాయణ, రాజు, గ్రామస్థులు, స్థానిక నాయకులు, సచివాలయ అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష పత్రి పూజ



**వీరఘట్టం, ఆగస్టు 30(వార్త):** వీరఘట్టంలోని కూరాకుల వీధిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రముఖ యజ్ఞకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సేవా సంఘం నేతృత్వంలోకూరాకుల వీధి కుల పెద్ద టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో లక్ష పత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో 108 మంది దంపతులు పాల్గొనగా 21 మంది వేద పండితుల మంత్రోపాన్యాసాలతో, ప్రత్యేక పూజలను వీరఘట్టం మారు మ్రోగేటట్టు అత్యంత వైభవంగా నిర్వహించారు. కూరాకుల వీధిలో గత 50 సంవత్సరాల నుండి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, అంతేకాకుండా మట్టితోనే 11 అడుగుల వినాయకుని విగ్రహాన్ని తయారుచేసి నెలకొల్పి, పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని లక్షపత్రి పూజలు నిర్వహించటం జరుగుతూ ఉంది. ఈ పూజలు ఉత్తరాంధ్రలో ఒక వీరఘట్టంలోనూ జరగటం విశేషం. అయితే పత్రిని సేకరించేందుకు 150 మంది వ్యక్తులు, ఐదు రోజుల పాటు అడవుల్లో తిరిగి పత్రిని సేకరించి పూజలు నిర్వహించటం గొప్ప విశేషమే మరి. భక్తులుకు అవసరమయ్యే పత్రిని వీరు అంద జేస్తుంటారు.అందుకే ఇక్కడ లక్ష పత్రి పూజలలో పాల్గొనేందుకు భక్తులు ఎగబడుతూ ఉంటారు. ఏది ఏమైనా ఆధ్యాత్మిక చింతనకు కేరాఫ్ గా కూరాకుల వీధి నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.



## ఓపెన్ క్యాటగిరి, గీత కార్మికుల బార్లు కేటాయింపు

**వీరఘట్టం, ఆగస్టు 30(వార్త):** ఎక్సైజ్ శాఖ లాటరీ విధానంలో ఓపెన్ క్యాటగిరి బార్లు, గీత కులాలకు సంబంధించిన బార్లు కేటాయింపుకు శనివారం లాటరీ విధానం నిర్వహించడం జరిగిందని జిల్లా మధ్య నిషేధ మరియు అబ్కారి శాఖ అధికారి అయిన బమ్మిడి శ్రీనాథుడు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ సమక్షంలో జరిగిందన్నారు. ఈ విధానం పార్వతీపురం మన్యం జిల్లాలో నాలుగు బార్లకు లాటరీ విధానం ద్వారా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో మొత్తం 19 అప్లికేషన్లకు రూ.96.90 లక్షలు వచ్చాయని శ్రీనాథుడు తెలిపారు.

## రక్తదాతకు అభినందనలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** ప్రముఖ రక్త దాత పాతిర్ల గిరిబాబు రెడ్డి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఎం. తోటూరుకి చెందిన గిరిబాబు ఇప్పటి వరకు 14 సార్లు రక్తదానం చేశారు. అలానే జిఎస్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయసహకారాలు అందించారు. జి ఎస్ ఫౌండేషన్, ప్రాణదాత బ్లడ్ బ్యాంకు, జెమ్స్, ఉద్దానం బ్లడ్ సెంటర్ యాజమాన్యాల తరపున ధ్రువపత్రాలు పొందారు.

## విక్రమపురంలో రేపు మహా అన్నదానం

**వీరఘట్టం, ఆగస్టు 30(వార్త):** విక్రమపురంలో సెప్టెంబర్ ఒకటో తేదీన మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గణేష్ యూత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ బహుత్తర కార్యక్రమానికి భక్తులందరూ విరివివేగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## వేలాడుతున్న విద్యుత్ వైర్లు సవరించండి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** మున్సిపాలిటీ లో వేలాడుతున్న విద్యుత్ వైర్లు సవరించాలని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, జిల్లా వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు ఉళాల భారతీ దివ్య కోరారు.ఈ మేరకు ఎలక్ట్రికల్ ఏఈకి వినతిపత్రం సమర్పించారు. గణేష్ నిమజ్జనం ఉన్న నేపథ్యంలో పట్టణ పరిధిలో అన్ని విద్యుత్ స్తంభాలపై పై ప్రమాదకరమైన స్థితి లో వేలాడుతున్న వైర్లు యుద్ద ప్రాతిపదికన ప్రత్యేక సిబ్బందిని నియమించి తొలగించాలని కోరారు. ఇటీవల ప్రమాదాలు జరుగుతున్నయని అన్నారు.

## శ్రీకుమార్ కళాశాలలో నేత్ర దాన పక్షోత్సవాలు

**మందస, ఆగస్టు 30(వార్త):** జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు సందర్భంగా మందస మండలంలోని హరిపురంలో గల శ్రీకుమార్ కళాశాలలో నేత్ర దాన పక్షోత్సవాలు జరిగాయి. ఆగస్టు 25నుండి సెప్టెంబర్ 8వ వరకు జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హరిపురంలో శ్రీకుమార్, జూనియర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు నేత్ర దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ రోణంకి వెంకటరమణ మాట్లాడుతూ కార్నియల్ అంధత్వం, కార్నియ మార్పిడి సర్జరీ ద్వారా మళ్ళీ దృష్టిని తీసుకుని రాగలమన్నారు. డోనర్ కార్నియ అవసరమని, నేత్ర దానం ద్వారా మాత్రమే కార్నియలను సేకరించగలమన్నారు. నేత్రదానం చేసి, చిరంజీవులవ్వాలని వక్తలు పిలుపునిచ్చారు. ఒకరి నేత్రదానం.. ఇద్దరికీ చూపునిస్తుందని, విద్యార్థులు సామాజిక భాద్యతగా నేత్రదానంపై ప్రజలుకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కాలేజీ విద్యార్థులు నేత్రదానం చేయడానికి నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ దుమ్ము లక్ష్మణరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డి.తాతారావు, కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**జలుమూరు, ఆగస్టు 30(వార్త):** జలుమూరు మండలం బొడ్డపాడు పంచాయతీలో పలువురు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని స్థానికులు తహసీల్దార్కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ రామారావు తన సిబ్బందితో కలిసి శుక్రవారం ఆక్రమణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫిర్యాదులో గ్రామస్థులు నడిచే నడకదారి ఆక్రమించుకున్నారని తెలియజేశారు. దీనిపై విచారణ చేపడతామని, ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ అన్నారు.





## కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

**సారవకోట, ఆగస్టు 30 (వార్త):** బుడితి జంక్షన్‌లో గురు శిష్య హస్తశిల్ప ప్రాశిక్షణ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక నైపుణ్యాలతో కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం చేయూతను అందించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బుడితి ఇత్తడి, కంచు వస్తువుల తయారీలో పేరుగాంచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పోన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పోన్నాన శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా విజ్ఞానం




**మందస, ఆగస్టు 30(వార్త):** విద్యా ద్వారానే విజ్ఞానం లభిస్తుందని సోంపేట కోర్టు ఆరవ అదనపు జిల్లా జడ్జి కె.కిషోర్‌బాబు అన్నారు. పాతకోట, బుడంబో గ్రామాల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. కులవివక్షత, అంటరానితనం ఉంటే ప్రజలకు న్యాయం చేసేందుకు కోర్టులున్నాయన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతిరావు, మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, ఎంఈఓ ఎం.లక్ష్మణరావు, న్యాయవాదులు వై.కృష్ణ మోహన్, ఎంసీహెచ్ శ్రీనివాసరావు, జగదీష్ పండా, ఎంఎల్ఎస్ఎస్ సిబ్బంది సుజాత, పీటర్, స్థానికులు పాల్గొన్నారు.

## సింగుపురంలో మెగా వైద్య శిబిరం



**నందిగాం, ఆగస్టు 30(వార్త):** సింగుపురంలో ఏకదంతా కాలనీ యూత్ ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రత్యేక మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య సేవలు, రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత వ్యాధుల పరీక్షలు, సాధారణ ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పేసిని నరేష్, నెయ్యిల శివాజీ, కనుతూరి సంతోష్ కుమార్, బుర్లే ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు కామ్రేడ్ ఢిల్లీరావు

**పలాస, ఆగస్టు 30(వార్త):** తన యావత్ జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన ప్రజా నాయకుడు కామ్రేడ్ ఢిల్లీరావు అని వామపక్ష నాయకులు అన్నారు. పలాస మండలం బొడ్డపాడులో శనివారం బత్తిన ఢిల్లీ రావు సంస్మరణ సభ జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే మనం ఢిల్లీరావుకు ఇచ్చిన ఘనమైన నివాళన్నారు. ఢిల్లీరావు స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా విశాఖ జిల్లా సిఐటియు నాయకులుగా, స్టీల్ ప్లాంట్ జోన్ సిపిఎం నాయకులుగా, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసిన ఒక నాయకుడన్నారు. వి ఆర్ కె కుమార్, నమ్మి రమణ, టి సన్యాసిరావు, పి దానేసు, జోగి కోదండరావు, కిక్కర ఢిల్లీరావు(కేడిఆర్) , బి వాసు దేవరావు, పి.దుర్యోధన బి పాపారావు, పోతనపల్లి కుసుమ, మద్దిలి నారాయణ, టి.త్రిలోచనరావు, యన్.గణపతి, కె.పురు షోత్తం, బత్తిని ప్రసాదరావు, రాజారావు, లక్ష్మణ, ఢిల్లీరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# గిరిజనుల భూములు గిరిజనేతరులు కాజేస్తున్నారు

**-రెవెన్యూ అధికారులే న్యాయం చేయాలి**

**-గిరిజన శక్తి సంక్షేమ సంఘం డిమాండ్**



**మందస, ఆగస్టు 30(వార్త):** దశాబ్దాలుగా తాతల, తండ్రుల కాలం నుంచి వ్యవసాయము చేస్తున్నామని, ఇప్పుడు ఎక్కడి నుంచో వచ్చిన గిరిజనేతరుడు గిరిజనుల భూములను కాజేసేందుకు రావడంపై గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందస మండలంలోని కొండలోగాం పంచాయతీ పరిధిలోని చాపరాయి గ్రామానికి చెందిన గిరిజనుల భూములను కబ్జా చేసేందుకు వీలుగా బడాబాబులు ముందుకు రావడం పై గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ భూమిని సర్వేకు ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు సర్వేయర్ బొడ్డపాటి బాబురావు, వీఆర్వో తులసీదాస్ వచ్చారు. గిరిజనులు అధికారులతో మాట్లాడుతూ కొత్త రికార్డులతో సర్వే చేస్తే తమకు న్యాయము జరగదని, పాత రికార్డులతో సర్వే నిర్వహించాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులు గిరిజనుల మాటలతో పాటు ఇక్కడ భూమికి సంబంధించిన వారు ఇచ్చిన రెవెన్యూ పట్టాదారు పుస్తకాలు, ఇతర ఆధారాలను అధికారులకు ఇచ్చారు. దీంతో సర్వేను వాయిదా వేశారు. కార్యక్రమంలో గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.నరసింహారావు, ఉపాధ్యక్షుడు ఎస్. శా%శీ%తారావు, కార్యదర్శి కృష్ణ, సంఘం సభ్యులు ఎస్.బాలకృష్ణ, లక్ష్మణరావు, ఎస్.లఖియా, మాజీ సర్పంచ్ జగ్గారావు, త్రినాధరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి






**మందస, ఆగస్టు 30(వార్త):** ప్రణాళిక బద్దంగా పంచాయతీల అభివృద్ధి చేసుకుంటే ప్రజల నుంచి మన్ననలు పొందవచ్చని ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ తిరుమలకుమార్ అన్నారు. మందస మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీల పురోగతి సూచిక ఎలా రూపొందించు కోవాలన్న విషయంపై శిక్షణ నిర్వహించారు. శిక్షణలో పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై చర్చించారు. కార్యక్రమం లో జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, మండల పరిషత్ పరిపాలన అధికారి బి.రుషేశ్వరరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**జలుమూరు:** ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీలలో నిర్వహిస్తున్న ప్రగతి కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళికలను సమర్పించాలని జలుమూరు ఎంపీపీ వాన గోపి, ఇన్చార్జ్ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశించారు. శనివారం జలుమూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సచివాలయ, పంచాయితీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఉన్న ప్రగతి యొక్క ప్రణాళికలను తక్షణమే నివేదికలను అందజేయాలని స్పష్టం చేశారు.

# గుండెపోటుతో పలాస ఎమ్మెల్యే గన్‌మన్ మృతి

**పలాస, ఆగస్టు 30(వార్త):** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గన్‌మెన్ తలగాపు శంకరరావు గుండెపోటుతో మృతిచెందారు. ఆయన పార్థివ దేహానికి అధికార లాంఛనాలతో స్వగ్రామం వీరభద్రపురంలో అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. శంకరరావు మృతితో పలాస టీడీపీ నియోజకవర్గ కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన కుటుంబానికి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు ఎమ్మెల్యే కార్యాలయ, పిఎస్ఓ సిబ్బంది బాధాతప్త హృదయంతో పాల్గొన్నారు. అంత్యక్రియలకు టీడీపీ నాయకులు ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పీరుకట్ల విఠల్, బూర్ల కృష్ణంరాజు, బి విజయ్, సాసుమాను గోపి, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది, పోలీసులు హాజరయ్యారు.

**అండగా నిలిచిన జిల్లా పోలీసు అసోసియేషన్.**

అనారోగ్యంతో మరణించిన పోలీసు కానిస్టేబుల్ తలగాపు శంకరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు కాశీబుగ్గ డీఎస్పీ ఎం.వి.అప్పారావు ఆధ్వర్యంలో శంకరరావు భార్య శిరీషకు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్ ఆర్.కృష్ణానాయుడు, అసోసియేషన్ ట్రెజరర్ కె.భుజంగరావు, కార్యవర్గ సభ్యులు నరసింగరావు, ఆర్ఐ శంకర్ ప్రసాద్, ఆర్ఎస్ఐలు హరనాథ్, రవి, సిబ్బంది రూ.లక్ష చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.








# రైతుల అభివృద్ధికి పీఏసీఎస్ దోహదం

**సారవకోట, ఆగస్టు 30 (వార్త):** బుడితి పిఎసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతులకు అన్ని రకాలైన సేవలను, ఆర్థిక అవసరాలను తీరుస్తూ వారి అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు దోహదపడతాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుడితి పిఎసిఎస్ చైర్మన్ గా పొన్నాన బాలకృష్ణ నాయుడ, డైరెక్టర్లుగా మెండ సూరన్నాయుడు, బోర ధనుంజయ్ లతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. పిఎసిఎస్‌లను మరింత అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత చైర్మన్‌దేనని స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని, ఎరువులు, పురుగుల మందులు అందిస్తూ, పండించే పంటను కొనుగోలు చేయడం ద్వారా వారి అభివృద్ధిలో పిఎసిఎస్‌లు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రైతుల హక్కులను కాపాడటం, వారి సంక్షేమాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పోన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పోన్నాన శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు మెండ మురళి కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బాల్య వివాహాలు నిర్మూలించాలి

**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** బాల్య వివాహాలు నిర్మూలించాలని జూనియర్ సివిల్ జడ్జి పి పరీష్ కుమార్ కోరారు. స్థానిక మున్సిపల్ బాలికొన్నత పాఠశాల లో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలు గురుంచి వివరించారు. ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఎం చిన్నం నాయుడు, న్యాయ వాదులు సోమ శేఖర్ రెడ్డి,కృష్ణ మూర్తి రెడ్డి,అనపన మురళి, మురళి బేహారా,ఉళాల భారతీ దివ్య తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

**సారవకోట, ఆగస్టు 30(వార్త):** సారవకోట మండలం ,బుడితిలో 94 లక్షల రూపాయలతో నిర్మించిన వసతి గృహాల భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వసతి గృహాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, సారవకోట పిఎసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, పోన్నాన సీతారాంనాయుడు, సర్పంచ్ పోన్నాన శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు మెండ



మురళి కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీల విజేత బొరివంక



**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** ఈదుపురం బేతాళయువజన సంఘం ఆశివీధి ఆధ్వర్యంలో 24వవినాయకచవితివార్సికోత్సవం సందర్భంగా 12 వ జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో 27 స్కూల్స్ పాల్గొనగా స్క్రీనింగ్ టెస్టు ద్వారా 10 టీం లను ఎంపికచేసి క్విజ్ పోటీలు నిర్వహించారు . ప్రథమ బహుమతిని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బోరివంక,ద్వితీయ స్థానంలో హరిపురం గీతం పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానంలో బోయితి పుట్టగకైవసం చేసుకున్నాయి. బెస్ట్ పెర్ఫార్మెన్స్ గా రాజపురం సాయి ,బోరివంక రవి దలాయి లు కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీలలో టాపిక్ “మానవత్వమే మన మతం బి దేశ సేవే మన ప్రథమ కర్తవ్యం” ప్రథమ స్థానం ఇచ్ఛాపురం మున్సిపల్ గర్ల్స్ స్కూల్ డి.అనురాధ,ద్వితీయ స్థానంలో డొంకూరు డి గాయత్రి,తృతీయ స్థానంలో ఇచ్ఛాపురం సత్యసాయి స్కూల్ బి అశ్వినీ, బహుమతులు గెలుచుకున్నారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖ అధికారి 2 విశ్వనాధం, సర్పంచ్ నర్తు వరప్రసాద్ రావు , వైస్ ఎంపీపీ దువ్వ వివేకానందరెడ్డి, నర్తు గంగయ్య, ఉప్పాడ ఈశ్వరరావు,దుక్క నీలాద్రి రెడ్డి, ఆసి లోహిదాస్, ఆసి కృష్ణారావు, ఉప్పాడ సోమేశ్వరరావు, ఉప్పాడ మోహనరావు, ఆసి రామారావు, ఆసి జగన్నాథం, దువ్వ సాంబమూర్తి, దుక్క నారాయణ,క్విజ్ మాస్టర్లు యాదవరావు, ఆసి మోహనరావు, ఆసి రామకృష్ణ, ఆసి విశ్వనాధం, దువ్వ రాంబాబు, ఆసి సాయి, ఉప్పాడ తులసయ్య, ఆసి రవి, ఆసి శివకృష్ణ, ఆసి వెంకటేష్, ఉప్పాడ బాలకృష్ణ, దుక్క దిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ఐక్యతకు ఉత్సవాలు దోహదం

**మందస, ఆగస్టు 30(వార్త):** గ్రామాల్లో జరిగే ఉత్సవాలు, పూజలు, పండగలు గ్రామీణుల ఐక్యతకు దోహదం చేస్తాయని మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు అన్నారు. మందస మండలంలోని మూలిపాడులో వినాయక ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం పలు ఆధ్మాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ పల్లెలు ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కలసి పూజలు చేస్తుంటారని, ఒకరికొకరు ఆనందంగా పాల్గొంటారన్నారు. దీంతో వారి మధ్య సమన్వయం ఏర్పడి, కలసికట్టుగా ముందుకు వెళ్తారన్నారు. మహిళలు కుంకుమపూజలు, అర్చకుల వేదమంత్రాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందన్నారు. అనంతరం వినాయక పూజలు, కుంకుమ పూజలల్లో మహిళలు పాల్గొన్నారు. భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. పురోహితులు



వినోద్ కుమార్ పాణిగ్రహి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సర్పంచ్ దంపతులు గుసిరి వెంకటరావు, సరస్వతి, ఎలుమల బైరాగి దంపతులు, దట్టి నీలయ్య దంపతులు, తెలుకుల మురళి దంపతులు, బొందల వెంకటరావు దంపతులు, మహిళలు కర్రి వరలక్ష్మీ, చెల్లూరిజ్యోతి, పిట్ట ప్రమీల, చెల్లూరి గున్నమ్మ, చెల్లూరి కృష్ణవేణి, బైలాడుచైనీ, సన్నసెట్టి దండాసి, తెలుకుల జగన్నాథం, పసుపురెడ్డి మురళి, సీహెచ్ లోకేష్, తెలుకుల లోకేష్, భీమారావు, రాజారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బాహుదా నదిలోకి రోడ్డు మార్గం కల్పించండి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** బాహుదా నదిలోకి వెళ్లేందుకు పాత వంతెన పక్క నుండి రహదారి మార్గం కల్పించాలని జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి 11 వ వార్డు కౌన్సిలర్ ఆసి లీలా రాణి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ కు వినతిపత్రం అందజేశారు. కార్తీక మాసం పుణ్య స్నానాలు కోసం మరియు కొత్తగా నిర్మిస్తున్న శివుని విగ్రహం వద్ద పూజలు నిమిత్తం రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ శంకర్ రెడ్డి, రెయ్యి జానకి రాం, సాడి రాము పాల్గొన్నారు.

## అలరించిన నాట్య ప్రదర్శన

**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** తిప్పనపుట్టుగలో సిద్ధి వినాయక పూజ మహోత్సవ సందర్భంగా వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ కూచిపూడి భరతనాట్యం జానపదాలు ఒరియా సంబల్పూరి నృత్యాలు ఆహుతులను అలరించాయి. నాట్య గురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో టీచర్స్ కావ్య, శైలు, పూజ, జయ, శ్వేత, మధుశ్రీ, రమ్యశ్రీ, దీపిక, శ్రీ దీక్షిత, నిహారిక, ప్రణవి, హారిక, స్రవంతి, జాహ్నవి, జ్వాలా, జైత్రి, పల్లవి, ఆమని, భవ్యశ్రీ, కె. చంద్రకళ, ధరణి వర్మ, సాయిఅక్షిత, చిన్నారులతో ప్రదర్శన ఇచ్చారు.

## యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

**పలాస, ఆగస్టు 30(వార్త):** ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో లేకుండా పోయిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన పలాసలో మాట్లాడారు. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి రాత్రికి రాత్రే యూరియా బస్తాలు అందుతున్నాయని, ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి సకాలంలో రైతన్న గానికి యూరియా సరఫరా చేయాలని కోరారు.

## 108 వంటకాలతో వినాయకునికి తీర్థప్రసాదాల సమర్పణ



**కొత్తూరు, ఆగస్టు 30 (వార్త):** కొత్తూరు గ్రామంలో వినాయక మహోత్సవాలు అత్యంత వైభవంగా శనివారం నాడు నిర్వహించారు. కొత్తూరు పంచాయతీ పరిధిలోని శ్రీ రామాలయం దేవాలయం నుంచి ఊరేగింపుగా భక్తులు గోగుల రామారావు నాయుడు కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపానికి తరలివచ్చారు.?ఈ సందర్భంగా, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో 108 రకాల వంటకాలతో స్వామివారికి తీర్థప్రసాదాలను సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### సోకులు తర్వాత..
## సమస్యలు పరిష్కరించండి

*** రూ.8 లక్షల ఈస్ట్ ఇండియా కంపెనీ ఆస్తి పన్ను బకాయి మాఫీపై కౌన్సిల్లో దుమారం * అధికారులను నిలదీసిన మున్సిపల్ వైస్ చైర్పర్సన్లు, కౌన్సిలర్లు * వాడివేడిగా ఇచ్ఛాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం**

**ఇచ్ఛాపురం, ఆగస్టు 30(వార్త):** మున్సిపల్ కార్యాలయానికి సోకులు తర్వాత చేద్దామని.. ముందు ప్రజా సమస్యల పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్పర్సన్ లాభాల స్వర్ణమణి అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ కార్యాలయం లోపల రోడ్డు నిర్మాణం, నేమ్ బోర్డు ఏర్పాటు చేసేందుకు, కొత్త గేటు ఏర్పాటు చేసేందుకు రూ11.50 లక్షల రూపాయలతో నిధులు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని వైస్ చైర్ పర్సన్ స్వర్ణమణి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే అంశాన్ని గత ఏడాది ఆగస్టులో జరిగిన కౌన్సిల్ సమావేశంలో నాన్ ప్లాన్ గ్రాంట్ నిధులతో చేపట్టుటకు పొందుపరిచిన అంశాన్ని కౌన్సిల్ తిరస్కరించిందని ఈ విషయాన్ని కమిషనర్ పక్కన పెట్టి ఎస్ఎఫ్సి గ్రాంట్ పేరుతో మరో అంశాన్ని తెరపైకి తెచ్చారని అభ్యంతరం వ్యక్తం చేస్తూ డీసెంట్ ఇచ్చారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న మున్సిపాలిటీలో కార్యాలయానికి సోకులు కంటే ప్రజల మౌలిక వసతులు తీర్చేందుకు దృష్టి సారించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధి మూడవ వార్డు అమీన్ సాహెబ్ పేటలో బోర్డర్ లో గల ఈస్ట్ ఇండియా ట్రాన్స్పోర్ట్ కంపెనీ ఆస్తి పన్ను రూ.7.99 లక్షలు బకాయిని మాఫీ చేయాలని కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బచ్చు జగన్ తీవ్ర వాగ్వాదం చేశారు. అలాగే పలు అంశాలపై సమావేశంలో వాడివేడిగా చర్చ సాగింది.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546